01ATP06.qxd:01ATP06.qxd 08/10/22 10:30 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 08 అక్టోబర్ 2022 పేజీలు : 04


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

రాజకీయాలపై క్లారిటీ ఇచ్చిన మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరా..!

- తాను మూడేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నా
- రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొంటా

మడకశిర టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం మంత్రిగా ప్రత్యేక నవ్యాంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా ఉన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై శుక్రవారం తన స్వగ్రామం అయినటువంటి నీలకంఠాపురంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఒక క్లారిటీ ఇచ్చారు. తాను మూడేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని తన రాజకీయ సెలవు కొనసాగుతుందని ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోవు అన్నారు. ఆలయ నిర్మాణ సమయంలో నేను రాజకీయాలు గురించి మాట్లాడనని ఆనాడు చెప్పానని ఇప్పటికి అదే మాట మీద కట్టుబడి ఉన్నానన్నారు. రాహుల్ గాంధీ జూడో పాదయాత్రలో తాను కూడా పాల్గొంటానని ఆలయం తరుపన వెళ్లి పట్టు శాలువ ప్రసాదం అందజేస్తానని ఆయన తెలిపారు. అలాంటి పెద్ద వ్యక్తి వచ్చిన తర్వాత మనం వెళ్లక తప్పదు అన్నారు. అనంతరం యధా ప్రకారం తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని తేల్చి చెప్పారు.

టీడీపీ నాయకులకు సిగ్గు ఎగ్గు లేదు

- అమ్మాయిని మోసం చేసిన ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలి
- మూడేళ్లుగా సంక్షేమ పథకాల వెల్లువ - ఐదేళ్లు ప్రజలను పట్టించుకోని టీడీపీ, బిజెపి
- జన్మభూమి కమిటీల ముసుగులో దోపిడి - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

పెనుకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ప్రేమ పేరుతో అమ్మాయిని వంచించి మోసం చేసిన తెలుగు దేశం పార్టీకి చెందిన ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి వ్యక్తిని పార్టీలో పెట్టుకోవడం తెలుగు దేశంపార్టీకి సిగ్గు ఎగ్గు లేదని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. శుక్రవారం 9వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ఫార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్తానికంగా నెలకొన్న సమస్యలను నేరుగా ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ నాయకులు మహిళల పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారు. కదిరి సంఘటనే నిదర్శనమన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులకు ఏ మాత్రం మానవత్వం ఉన్నా అలాంటి వ్యక్తులను పార్టీలో నుంచి బహిష్కరించాలని ఆయన అన్నారు. ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని మండి పడ్డారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. 14 ఏళ్లుగా సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏనాడూ మంచిచేయలేదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టీడీపీ, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, కానీ ప్రజలకు మంచి చేసే పథకాలను రూపొందించలేక పోయారని అన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల్లో జన్మభూమి కమిటీల ముసుగులో దోపిడి జరిగిందన్నారు. దేశంలో ఎవరూ చేయని విధంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా చేశామని, ఇదే విషయాన్ని ప్రజలు గడపగడపకు వెళ్తున్న సందర్భంలో తెలియజేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ విజయధంకా మోగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైఎస్ చైర్మన్ సునీల్, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, జయశంకర్‌రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ వాల్మీకి నరసింహులు, కౌన్సిలర్లు శ్రీరాములు, రఘునాథరెడ్డి, బోయ బాబు ఫరీద్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, భార్గవ్, ఎంపిడిఓ శివశంకరప్ప, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు

- కుటుంబ డాక్టర్ విధానంతో మెరుగైన వైద్యసేవలు
- మంత్రి గుమ్మనూరు జయరాం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:

వైద్యరంగంలో కుటుంబ డాక్టర్ విధానం ఒక విప్లవాత్మకమైన మార్పులను తీసుకువస్తుందని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమల శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఫ్యామిలీ ఫిజిషియన్(కుటుంబ డాక్టర్) విధానంపై జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణ, తిప్పేస్వామి తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆగస్టు 15వ తేదిన అద్భుతమైన కుటుంబ డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ విధాన్ని ఉన్నతంగా అమలు చేసేందుకు సలహాలు, సూచనలు స్వీకరించారు. దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ విధానం లాగే కుటుంబ డాక్టర్ విధానం కూడా అత్యుత్తమైన పథకమని, వైద్యఆరోగ్యంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఇంతకుమూడు మారుమూల ప్రాంతాల ప్రజలు అనంతపురం, హిందూపురం బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్ళి చికిత్సకోసం వెళ్ళాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్కోక్క పిహెచ్‌సి కేంద్రానికి ఇరువురు డాక్టర్ల చొప్పున నియమించడం జరిగిందన్నారు. ఒక డాక్టర్ పిహెచ్‌సిలో ఉంటే మరొక డాక్టర్ మారుమూల గ్రామంలో వైద్యచికిత్సలు అందించేలా చూస్తున్నారన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లో 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైద్య రంగానికి పెద్ద పీట వేశారన్నారు. జిల్లాలో 41 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 7 చోట్ల డాక్టర్లు లేరని, వారిని త్వరితగతిన నియమించేందుకుచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ తిప్పేంద్రనాయక్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్ రెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓలు డాక్టర్ అయినొద్దీన్, డాక్టర్ నివేదిత, డాక్టర్ సెల్వి సాల్మన్, డాక్టర్ మంజువాణి, డిఐఓ కృష్ణయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు - కలెక్టర్ బసంత్‌కుమార్

కుటుంబ డాక్టర్ విధానం సమర్థవంతంగా పనిచేసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. యుద్ధప్రాతిదికన ఆసుపత్రులలో డాక్టర్‌లను, ఇతర సిబ్బందిని నియమించే ప్రయత్నాలు జరుగుతన్నాయని, డాక్టర్‌లకు తగినంత నిబద్ధత ఉండాలని దూర ప్రాంతాలలో నివాసం ఉండకుండా స్థానికంగా నివాసముండాలన్నారు. జిల్లా అధికారులు పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల పరిశీలనకు వెళ్ళినప్పుడు సంబంధిత డాక్టర్లు స్థానికంగా నివాసం ఉంటున్నారా? లేదా? అనేది పరిశీలించాలని, స్థానికంగా నివాసం లేకపోతే హెచ్చరికలు చేసి అయినా తీరు మారకుంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ స్థానికంగా లేకపోవడం వ్యవస్థను బలోపేతం చేసినా నిర్వీర్యమౌతుందన్నారు. ఆసుపత్రులలో జనరిక్ మందులు, అన్ని డయాగ్నస్టిక్స్ టెస్ట్‌లు అందుబాటులో ఉన్నాయని, వాటి పనితీరును పరిశీలించాలన్నారు. ప్రభుత్వం వైద్యఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినందున జిల్లాఓని వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, అర్బన్ క్లీనిక్స్ నిర్మాణాలను వచ్చే నవంబర్ నాటికి పూర్తి చేసి సిద్ధంగా ఉంచుతామన్నారు. డాక్టర్ పోస్టులతో పాటు అన్ని రకాల రంగాల్లో ఉన్న 750 పోస్టులను అక్టోబర్ 15 నాటికి నియమించడం జరుగుతుందన్నారు. వ్యవస్థ అంతా సమాయత్తంగా ఉందని, కుటుంబ డాక్టర్ విధానంపై పరిరక్షణ చేసేందుకు జిల్లా యంత్రాంగం నిబద్ధతతో ఉందన్నారు.

సిహెచ్‌సి, పిహెచ్‌సి వ్యవస్థను బలోపేతం చేయండి -ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి :

సిహెచ్‌సి, పిహెచ్‌సి సెంటర్లను ఏరియా ఆసుపత్రులను బలోపేతం చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఆయా ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉంచాలని, సిహెచ్‌సి, పిహెచ్‌సిలు ఉండే చోట డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలనిరోగులకు అత్యవసరమైతే ఇబ్బందులు లేకుండా సమయానికి వైద్యం అందించేలా చూడాలని, ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం బాగా అమలు చేయాలన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం చాలా గొప్పది -ఎమ్మెల్యే తిప్పేస్వామి :

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం చాలా గొప్పదని, ఇలాంటి పథకం ప్రజలకు అందుబాటులోకి తెచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలియజేశారు. ముఖ్యమంత్రి విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని, అందులో భాగంగా ఇలాంటి విధానం దేశంలోఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అమలు చేస్తుండడం ఎంతో గొప్పవిషయమన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా డాక్టర్‌కు, రోగికి మధ్య నమ్మకం ఏర్పడుతుందని, ఈ పథకం దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందన్నారు.

కుపోషణపై పోరులో

అంగన్‌వాడీలే కీలకం

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సిడిపిఓలు, ఏసిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

పిల్లల్లో కుపోషణపై పోరులో అంగన్‌వాడీలే కీలకం అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. అంగన్‌వాడీలు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాలు చక్కగా అమలు చేయగలిగితే పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని జయించవచ్చన్నారు. శుక్రవారం స్తానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అంగన్‌వాడీల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజల చేతుల్లోకి నేరుగా డబ్బులు అందించడం వల్ల నిరుపేద కుటుంబాల్లో సైతం పిల్లలకు సరైన భోజనం పెట్టలేని పరిస్థితులు దాదాపు కనుమరుగయ్యాయన్నారు. అయినప్పటికీ అవగాహన లోపం, సరైన పర్యవేక్షణ లేని కారణంగా జిల్లాలో రక్తహీనత, ఐదేళ్లలోపు శిశువుల మరణాలు వంటి కుపోషణ సూచీలు సంతృప్తికర స్థాయిలో లేవన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లల వివరాలు కచ్చితంగా నమోదు చేయగలిగినప్పుడు మాత్రమే కుపోషణను గెలవడం సాధ్యమవుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పిల్లలకు, గర్భవతులకు అందించే సంపూర్ణ పోషణ కిట్‌లోని పౌష్టికాహారం లబ్దిదారులు మాత్రమే తినేలా చూడాలన్నారు. బాల్య వివాహాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని, తల్లిదండ్రులపై బైండోవర్ కేసులు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సిడిపిఓలు, ఏసిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురోగమన దిశగా దూసుకువెళుతోన్న రాష్ట్రం

- జడ్పీ చైర్మెన్ బోయ గిరజమ్మ, ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

గడపగడపకులో ప్రజలతో మమేకమైన జడ్పిచైర్మెన్ ఎమ్మెల్యే

కదిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వినూత్న సంక్షేమ అభివృద్ధి రథచక్రాలతో పురోగమణదిశగా రాష్ట్రం ముందుకు దూసుకుపోతోందని ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డిలు పేర్కొన్నారు. ఇందులో భాగంగా కదిరి మండల ం కుమ్మరవాండ్లపల్లి-2 గ్రామ సచివాలయ పరిధిలోని మత్తన్నగారిపల్లిలో గ్రామాలలో శుక్రవారం జడ్పీ చైర్మెన్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కుమ్మరవాండ్లపల్లి పంచాయితీ వాసులు మంగళ హారతులతో పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడ ఉన్న ప్రభుత్వ శాఖ అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఎస్సీ కమ్యూనిటి హాల్, నిర్మించాలని, బరేల్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత రెవెన్యూశాఖ అధికారులతో మాట్లాడి బరేల్‌గ్రౌండ్‌కు భూమిని కేటాయించాలన్నారు. కొన్ని ఇళ్లకు సంబంధించి హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ పెండింగ్ ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి తనకు రిపోర్టు కాపీ ఇవ్వాలని ఆదేశించారు. మౌజమ్ క్వార్టర్స్‌కు ఒక వాలంటీర్‌ను కేటాయించాలని తెలపగా ఎంపిడిఓ సుధామణితో మాట్లాడి వాలంటీర్‌ను నియమించాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రథసారథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. రోజురోజుకు పెరుగుతున్న జనాధరణ చూస్తుంటే ఎంతో ఆనందం కలుగుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ సుదీర్ఘపాద యాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి నేటివరకూ 98.5 శాతం హామీలను నెరవేర్చామన్నారు. భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేస్తుంటే ప్రతిపక్షనేత బురదజల్లే ప్రయత్నాలు చేయడం సమంజసంగా లేదన్నారు. అభివృద్ధివైపే ప్రజలంతా మగ్గు చూపుతున్నారన్న సంగతి గుర్తెరిగి విమర్శలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్, జడ్పిటిసి రాధాబాయి, సర్పంచ్ శాంతాబాయి, మండల కన్వీనర్ ప్రకాష్, వైసిపి నాయకులు మణికంఠనాయక్, ఎస్టీ సెల్ క్రిష్ణానాయక్, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అధికార వికేంద్రీకరణతోనే ప్రగతి

-చంద్రబాబువి ఊసరవెల్లి రాజకీయాలు -ఎంఎల్‌సి ఇక్బాల్ ఫైర్

మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి

హిందూపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఏపిలో అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో చంద్రబాబు వికేంద్రీకరణ వుంటేనే మంచిదని అభివృద్ధి ఒకే చోట చేయడంలో రాష్ట్ర విభజనంలో హైదరాబాద్‌ను కోల్పోవాల్సి వచ్చిందని చెప్పి ఇప్పుడు మాట మార్చడాన్ని ఊసరవెల్లి రాజకీయాలు అంటూ విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో చంద్రబాబు ఓ ఇంటర్వ్యూలో పై విధంగా మాట్లాడిన వీడియోను మీడియా ఎదుట ప్రదర్శించారు. గత టిడిపి హయాంలో అమరావతి రాజధాని విషయంలో భూమి కొనుగోలు చేయకుండా ల్యాండ్ పూలింగ్ చేయడాన్ని ఎంఎల్‌సి తప్పుబడుతూ రియల్ ఎస్టేట్ దందా కోసమే అప్పటి ప్రభుత్వం అలా చేసిందన్నారు. దీనిని ఎన్నికల కమీషన్, సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణిస్తూ గతంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించాలని ఆయన కోరారు. అమరావతి రైతుల పేరుతో జరుగుతున్న యాత్రలో రైతుల కంటే టిడిపి వారే ఎక్కువగా వున్నారన్నారు. ఈ యాత్రలో ఐటం సాంగ్‌ల ప్రదర్శన, మహిళలు తొడలు కొడుతూ సవాల్ చేయడం సిగ్గుపడాల్సిన విషయమని విమర్శించారు. రాజధాని అంశంలో గతంలో బిజెపి, కమ్యూనిస్టులు అనుసరించిన వైఖరి మార్చుకుని యూటర్న్ తీసుకున్నారని ఇప్పుడు అమరావతి మాత్రమే రాజధానిగా వుండాలని వారు ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికను వక్రీరిస్తూ తాను ఏర్పాటు చేసిన నారాయణ కమిటీ రిపోర్టునే అసలుదని చెప్పి ఏపి ప్రజలను చంద్రబాబు మోసం చేశాడని తప్పుబట్టారు. ఒక్క అమరావతినే రాజధానిని చేయడంలో టిడిపి పట్టుబట్టడం ఎందుకుంటే ఆ ప్రాంతంలో అంతకుముందే వేల ఎకరాలను టిడిపి వారు కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ దందాకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికైనా తన స్వార్థం కోసం కాకుండా ఏపి సమగ్రంగా అభివృద్ధి చెందేందుకు మూడు రాజధానులతో కూడిన వికేంద్రీకరణకు అడ్డుకునే చర్యలు మానుకోవాలని ఆయన హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నడిమివంక పూడికతీత పనులు పరిశీలన

నడిమి వంక పూడిక తీత పనులను దగ్గరుండి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలోని 48వ డివిజన్ పరిధిలో నడిమివంక పూడిక తీత పనులను అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. అధిక వర్షాలతో పై నుంచి వస్తున్న నీటి ప్రవాహం కారణంగా నగరంలోని నడిమివంకలో నీటి ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా భైరవనగర్ సచివాలయం వెనక వైపు ఉన్న వంకలో పూడిక తీత పనులు చేపట్టారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం ముగించుకుని తర్వాత నేరుగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే అనంత దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఎక్కడికక్కడ ఆక్రమణలు అధికం కావడం కారణంగా నీటి ప్రవాహం సరిగా జరగడం లేదని గుర్తించి వర్షం నీరు సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. రజకనగర్, బాలాజీకాలనీ, ఆర్‌కె నగర్ వెనుకభాగం ప్రాంతాల్లోని నడిమివంకలో జెబిసి, హిటాచీలతో పూడిక తీయించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురామ్, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పోరేటర్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు రాధాకృష్ణ పాల్గొన్నారు.

02ATP27.qxd:02ATP27.qxd 08/10/22 10:26 PM Page 1

తెలుగుదేశం నాయకుడు బండారు వెంకటేశులు ఆకస్మిక మరణం

- టిడిపి జండాకప్పి నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

భౌతిక కాయానికి పార్టీ జండా కప్పి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని భట్టువానిపల్లి గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు బండారు వెంకటేశులు ఆకస్మికంగా మరణించడంతో తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం భట్టువానిపల్లి గ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి పార్టీ జండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అదినుండి ఎంతో కృషి చేసారని, అయన మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. అయన భౌతికంగా దూరం అయినప్పటికీ అయన సేవలు మాత్రం చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా కుటుంభ సభ్యులనుఓదార్జి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతిమయాత్రలో కూడా పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో దొడగట్ట నారాయణ, సత్యప్ప,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంకంపల్లి-రామసాగరం ఆర్‌బికెల్లో సమావేశం

బెళుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలో అంకంపల్లి-రామసాగరం గ్రామాల్లో శుక్రవారం ఆర్‌బికె సర్పంచు రామకృష్ణమ్మ, చిదానందయాదవ్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ అదేశాల మేరకు ప్రత్యేక అధికారి తిమ్మారెడ్డి, వ్యవసాయ సలహా మండలి కొత్తగా ఏర్పాటు చేసారు. వ్యవసాయ సలహా మండలిలో రైతులతో మాట్లాడుతూ రైతులందరూ కెవైసి బుకింగ్ చేయించుకోవాలని, అంకంపల్లి, రామసాగరం అరటి పంటు 50శాతం సాగుచేస్తున్నారు. ఈ పంటలకు వైరస్ తగలడంతో రైతులకు పలు సలహాలు, సూచనలు తెలిపారు. రైతులు కూడా రబీ సీజనులో పప్పుశెనగ, ధనియాలను సబ్సిడీతో రైతులకు అందించాలని అధికారికి తెలిపారు ప్రతిరైతు ఫిబ్రవరి,మార్చిలో భూసార పరీక్షలు చేయించుకోవాలని, వ్యవసాయ ట్రాక్టర్లకు సంబందించిన పరికరాలను రైతులకు అందజేయాలని తెలిపారు. పశువైద్యులు డా॥రమేష్ అంకంపల్లి గ్రామంలో లంప్‌స్కిన్ వ్యాదులపై అవగాహన కల్పించి, అ గ్రామంలోని పశువులకు టీకాలను పూర్తి చేసామన్నారు. ఈ టీకాలకు ప్రభుత్వం నుండి మందు వచ్చిన వెంటనే రామసాగరంలో కూడా టీకాలు వేస్తామన్నారు. అంకంపల్లి,రామసాగరంలో ఎరువులను కూడా అందుబాటులో ఉంచాలని అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన వేపులపర్తి-రాయదుర్గం రోడ్డు

-మంత్రి అదేశాలతో పరిశీలించిన స్థానిక నాయకులు

నీటి ప్రవాహానికి కోట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి

బ్రహ్మాన ముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని వేపులపర్తి-రాయదుర్గం రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బిటిపి నుండి అధికంగా నీటి ప్రవాహం రావడంతో అరకిలోమీటరు రోడ్డు కొట్టుకుపోయిందని, దీన్ని గుర్తించిన మంత్రి ఉషశ్రీచరణ్ అదేశాల మేరకు స్థానిక ఎంపిపి చంద్రశేకర్‌రెడ్డి,, మండల కన్వీనర్ కెపి బసవరాజు, సర్పంచు పైనింటి రంగప్ప, మంజునాథ్, ఎంపిటిసి బుసప్ప, మండల ఇన్‌ఛార్జి పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, పోలోపల్లి లోకేష్‌లు శుక్రవారం పరిశీలించారు. వెంటనే తగు చర్యలు తీసుకుని మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా తిప్పారెడ్డి, పిల్లలపల్లి మాజీ సర్పంచు వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్ శరణప్పలు పాల్గొన్నారు.

రైతులు ఈకెవైసి నమోదు చేసుకోవాలి

ఆర్‌బికె సిబ్బందికి సూచనలు ఇస్తున్న మండల వ్యవసాయాధికారి

లేపాక్షి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : మండలంలో ఈ క్రాప్ నమోదు చేసుకున్న 5544 మంది రైతులు 10,620 ఎకరాలకు గాను తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 10వతేదీలోపు ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. శుక్రవారం ఆర్‌బికెలకు ఎంపికైన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి ఆర్‌బికె కేంద్రాల్లో రైతులకు సేవలు సమర్థవంతంగా అందించుటకు ఒక వాలంటీర్‌ను కేటాయించడం జరిగిందని ఆర్‌బికె సిబ్బంది సమన్వయంతో రైతు భరోసా కేంద్రంలోని రైతులకు సేవలు అందిస్తారన్నారు. వ్యవసాయశాఖ అమలవుతున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్యశిబిరానికి విశేష స్పందన

వైద్యపరీక్షలు హాజరైన దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం గ్రామానికి విచ్చేసిన విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామస్తులు వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ ఆదేశ్‌బాబు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు జ్వరాలు, తలనొప్పి, దగ్గు, జలుబు, తదితర సాధారణ జబ్బులకు సంబంధించి 120 మందికి వైద్యపరీక్షలు అందించి మందులను పంపిణీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి వారి ఆరోగ్యానికి అండగా నిలవడం హర్షించతగ్గ విషయమని లేపాక్షి మండల టిడిపి కన్వీనర జయప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థాపిక ఎంపిటిసి గంగాధర్, టిడిపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జయకృష్ణారెడ్డి, టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగరాజు, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, జయరామ్, వేణు, అరవింద్, సతీష్, కొత్తపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

సిపిఐ జాతీయ సదస్సులను జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 ప్రభాతవార్త : విజయవాడ మహానగరంలో ఈనెల 14వ తేది నుండి 18వరకూ నిర్వహించే జాతీయ సదస్సులను జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీడి పిలుపునిచ్చారు. శుక్రవారం కళ్యాణదుర్గం వచ్చిన సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన ఎఐఎస్ఎఫ్ ముఖ్యనాయకుల సమావేశంలో అయన మాట్లాడుతూ జాతీయ సదస్సులో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని యువ చైతన్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

ఇస్రో నిర్వహించిన క్విజ్‌లో చోళసముద్రం విద్యార్థినికి ప్రథమ స్థానం

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఆధ్వర్యంలో ఇటీవల లేపాక్షి ఓరియంటల్ పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో చోళసముద్రం ఉన్నత పాఠశాల విద్యార్థిని హర్షిణి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం చోళసముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధామణి ఆధ్వర్యంలో హర్షిణిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇస్రో నిర్వహించిన క్విజ్ పోటీల్లో చోళసముద్రం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న హర్షిణి ప్రథమ స్థానంలో నిలవడం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సుజాతదేవి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాలెంటీర్లకు వ్యవసాయ పథకాలపై అవగాహన

కణేకల్లు, అక్టోబర్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో ఇటీవల రైతు భరోసా కేంద్రాలకు నియమించిన వాలెంటీర్లకు వ్యవసాయ శాఖ పథకాలపైన ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ఈ క్రాప్ బుకింగ్, వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా, పొలంబడి, ధాన్యం సేకరణ, సున్నా వడ్డీ పంట రుణాలు, వైఎస్ఆర్ యంత్ర సేవా, ఇతర పథకాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21 మంది ఆర్‌బికెల నుంచి వాలెంటీర్లు హాజరు కాగా మండల వ్యవసాయాధికారి శిక్షణ తరగతులు నిర్వహించారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

వ్యవసాయ మండలి సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

కణేకల్లు, అక్టోబర్ 7 ప్రభాతవార్త : అనంతపురం జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ ఉత్తర్వుల మేరకు ఆర్‌బికె వ్యవసాయ సలహా మండలి నిర్వహణకు 21 మంది ప్రత్యేక అధికారులను నియమించి, వారి సమక్షంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాలను ఆయా చైర్‌పర్సన్‌ల అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్యంగా సమావేశంలో రబి సీజన్‌కు ఎరువులు, విత్తనాలు, అవసరమైన మోతాదులో ఆర్‌బికెలలో ఉంచాలని సభ్యులు తీర్మానించడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో ఇకెవైసి వెంటనే రైతులు పూర్తి చేసుకోవాలని లేని యెడల ప్రభుత్వ పథకాలు డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాల, అర్హతను కోల్పోతాయని అధికారులు కమిటీ సభ్యులకు, రైతులకు అవగాహన కల్పించారు.

ఎన్‌జిఓల సంఘం కళ్యాణదుర్గం తాలూకా నూతన అధ్యక్షులుగా చెన్నారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

ఎన్‌జిఓ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 ప్రభాతవార్త : స్థానిక ఎన్‌జిఓల సంఘం అనంతపురం కేంద్రంలోని ఎన్‌జిఓల సంఘ కార్యాలయంలో సమవేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో ఎన్నికల అధికారిగా జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీధర్‌స్వామి సమక్షంలో కళ్యాణదుర్గం తాలూకా నూతన అధ్యక్షులుగా చెన్నారెడ్డి, కార్యదర్శిగా హరిప్రసాద్, మరో 9 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ మాట్లాడుతూ సభ్యులందరిక సహకారంతో కళ్యాణదుర్గంలో ఎన్‌జిఓ భవనాన్ని నిర్మించామని, తాలూకాలో ఏ సమస్యలు వచ్చినా సభ్యులందరూ వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, జమీలబేగం, సిటీ కార్యదర్శి శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా..గ్రీన్‌హైవే భూబాధితుల ఆందోళన

- నాలుగు పంచాయతీల మీదుగా..200 ఎకరాలకుపైగా భూముల్లో హైవే అంటూ హద్దుల నిర్ధారణ- రైతులకు ముందస్తు సమాచారం లేదు..నష్టపరిహారం ఎంతో తెలియదు..చెబితేనే భూములు ఇస్తాం

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న భూబాధితులు

గోరంట్ల, అక్టోబర్ 7 ప్రభాతవార్త : జాతీయ రహదారి గ్రీన్‌హైవే గోరంట్ల మండలంలోని నాలుగు పంచాయతీల మీదుగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతుల్లో ఆందోళన మొదలై శుక్రవారం తహశీల్దార్ రంగనాయకులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు పులేరు సోమశేఖర్, కాంగారెడ్డిపల్లి గోవిందురెడ్డి, దీనవాండ్లపల్లి నరేష్, శ్రీనివాసులు, సాయి, డాక్టర్ రవితేజ, తదితరుల నేతృత్వంలో వినతిపత్రం అందచేశారు. అయితే బాధిత రైతుల వివరాల మేరకు మండలంలోని వానవోలు కొండాపురం, పులేరు, బూదిలి పంచాయతీల పరిధిలో దాదాపు రైతులకు చెందిన 200 ఎకరాలకు పైగా భూముల్లో గ్రీన్‌హైవే ఏర్పాటు చేయబోతున్నారని అయితే రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం గాని, నోటీసులు గాని ఇవ్వకుండా భూముల్లో హైవే హద్దులు ఏర్పాటు చేస్తూ రాళ్లు పాతుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులకు ఆ విషయాలు పూర్తిగా అవగాహన కల్పించాల్సిన అవసరం వుందని అరకొర భూములు హైవేకు వెళ్లిపోతే మా కుటుంబ జీవనం దుర్భరమవుతుందని కావునా మా నిరుపేద కుటుంబాలను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం న్యాయం చేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తహశీల్దార్ రంగనాయకులుకు బాధిత రైతులు తెలియచేశారు. ఈ సంఘటనపై తహశీల్దార్ స్పందిస్తూ రైతులు ఆందోళన చెందాల్సిన అసవరం లేదని జాతీయ రహదారి నిబంధనల మేరకు సర్వే జరుగుతోందని ప్రభుత్వం రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధరే అందిస్తుందన్నారు. ప్రధానంగా గోరంట్ల మండలంలో 200.94 ఎకరాల భూముల్లో హైవే వుంటుందని ఆయన తెలిపారు. చివమత్తూరు మండలం శెట్టిపల్లి సమీపం నుండి చాగలేరు మీదుగా బూదిలి పంచాయతీలో ప్రారంభమై పులేరు, కొండాపురం, వానవోలు మీదుగా ముందుకు సాగుతుందని తెలియచేశారు. ప్రధానంగా రెవెన్యూ గ్రామాల పరిధిలో పరిశీలిస్తే గౌనివారిపల్లి పంచాయతీలో 55.50 ఎకరాలు, బూదిలి పరిధిలో 67.52, మలసముద్రం పరిధిలో 19.19, పులేరు పరిధిలో 37.90, బయన్నకుంటపల్లి పరిధిలో 17.21, వానవోలు పరిధిలో 68.58, జక్కసముద్రం పరిధిలో 0.19 ఎకరాల భూమిలో హైవే ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.

ఆటో బోల్తాపడి ఒకరు మృతి 7 మందికి తీవ్రగాయాలు

ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీదేవి

గుత్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : బ్రతుకుదెరువుకని వెళుతూ..వారి బ్రతుకే ఛిద్రమై ఆటో ప్రమాద రూపంలో వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. పట్టణంలో ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాలకు వ్యవసాయ పనులకు వెళుతూ ఆటో బోల్తా పడడంతో మహిళా కూలీలు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. గుత్తి పట్టణంలోని చెర్లోపల్లికాలనీకి చెందిన 11 మంది మహిళా కూలీలు పెద్దవడుగూరు మండలంలో మెరపతోట పొలంలో కూలి పనులకు ఆటోలో బయలుదేరారు. ఈ నేపథ్యంలో బళ్లారి - కృష్ణపట్నం రహదారి నడుమ జక్కలచెరువు సమీపంలో కుక్క అడ్డురావడంతో డ్రైవర్ ఆటోకు బ్రేక్ వేయగా ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా 7మంది తీవ్రంగాగాయపడగా మరో 6 మందికి స్వల్పగా యాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన లక్ష్మీదేవి (64) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె పెద్దకోడలు పరిస్థితి విషమంగా వుండడంతో కర్నూల్‌కు చిన్నకోడలును అనంతపురం తరలించారు. మిగిలిన వారు పద్మావతి, లక్ష్మీ, రాధ, శివలక్ష్మి, పుల్లమ్మ, కళ, తదితరులను అనంతపురంకు తరలించారు. కాగా ఒకేకుటుంబంలో అత్త మరణం మరో ఇరువురు కోడళ్లు ఆసుపత్రి పాలుకావడంతో వారి కుటుంబాన్ని కలిచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, చెర్లోపల్లికాలనీ ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డిలు ఆసుపత్రికి చేరుకుని తమ సొంత ఖర్చుతో బాధితులను ప్రత్యేక అంబులెన్స్‌లో కర్నూల్, అనంతపురంకు తరలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరిశీలించిన కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, మండల కార్యదర్శి రామకృష్ణ, రేణుక, రమేష్‌లు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని క్షతగాత్రులకు పూర్తిస్థాయిలో వైద్యం ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు సవరించి పట్టణ ప్రాంతంలోని కూలీలకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సంఘటనా స్థలాన్ని అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

క్షతగాత్రులను వైకాపా నేతలు తరలిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు గుత్తి విద్యార్థుల ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గుత్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయిలో జరగనున్న యోగా పోటీలకు గుత్తి పట్టణానికి చెందిన ఆర్‌కె యోగా సెంటర్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 5 బంగారు, రెండు రజత పతకాలు సాధించారు. జ్ఞానశ్రీ, ఖ్యాతిరెడ్డి, ప్రవీణ్‌ప్రసాద్, సాయి, హర్షవర్ధన్‌లు బంగారు పతకాలు సాధించగా అఖిలసాయిరెడ్డి రజత పతకం సాధించారు. విజేతలను శిక్షకులు రామకృష్ణ, టార్జెంట్ కృష్ణలు అభినందించారు. ఈ నెల 9న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

మండలంలో వ్యవసాయ గణన శిక్షణ తరగతులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

గుడిబండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు మహబూబ్ పీరా ఆధ్వర్యంలో వ్యవసాయగణన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మహబూబ్ పీరా మాట్లాడుతూ.. వ్యవసాయ గణన ముఖ్య ఉద్దేశ్యం జాతీయ స్థాయిలో వ్యవసాయ రంగంలో వివిధ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయుటకు, వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో వినియోగించడం జరుగుతుందని తెలిపారు. అలాగే భూ కమతాల గణన గురించి భూ కమతాల తరగతి లెక్కింపు సామాజిక స్థితి, లింగ వర్గీకరణ, వ్యక్తిగత సంయుక్త, సంస్థాగత భూ వినియోగం, కౌలు స్వభావం మొదలైనవి ఈ గణనలో లెక్కించ వలసి ఉటుందని తెలిపారు. అందరు విఆర్‌ఓలు గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహ్మద్ బిలాల్, ఏఎస్ఓ వెంకటరమణ, డివైఎస్ఓ మల్లికార్జున, మండల విఆర్‌ఓలు పాల్గొన్నారు.

అక్రమ గ్రానైట్ తవ్వకాలు ఆపండి

- తహశీల్దారుకు విన్నవించిన ఎస్సీ, ఎస్టీల జెఎసి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

కంబదూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త : అక్రమ గ్రానైట్ తవ్వకాలు ఆపండి అంటూ ఎస్సీ, ఎస్టీ జెఎసి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి శుక్రవారం తహశీల్దారు నయాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గం కొండ సమీపంలో ఉన్న గ్రానైట్ తవ్వకాలు చేపడుతున్న ప్రొఫెషనల్ క్వారీ యాజమాన్యాలు రైతులతో ఒప్పందం తీసుకున్న లీజును ధిక్కరిస్తూ రైతుల పొలాల్లో అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు చేపడుతున్నారన్నారు. అందు వల్ల సర్వే చేయించి వెంటనే గ్రానైట్ తవ్వకాలు ఆపించాలంటూ తహశీల్దారుతో తెలియజేశారు. అంతేకాకుండా కొండవద్దకు వెళ్లి రైతు పొలాలను పరిశీలించారు. అనంతరం ఈ విషయమై ఆర్డిఓకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించండి- ఏఓ

వాలెంటీర్లకు అవగాహన కల్పిస్తున్న ఏఓ ఆదినారాయణ

కనగానపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : ఆర్‌బికె కేంద్రాల్లో వాలెంటీర్లు అందుబాటులో ఉండి రైతులకు సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆర్‌బికె వాలెంటీర్లపై ఉందని మండల వ్యవసాయ అధికారి జి.ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం నూతనంగా ఎంపికైన ఆర్‌బికె వాలెంటీర్లకు ఏఓ ఆదినారాయణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌బికె కేంద్రాల్లో అందుబాటులో ఉండి రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆర్‌బికె వాలెంటీర్లు నియమించడం జరిగిందని ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాల్సిన బాధ్యత నూతన వాలెంటీర్లపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర, ప్రకాష్, శివప్ప, మాదవనాయుడు, భార్గవ్‌కుమార్, లక్ష్మినారాయణ, రుక్మిణి, నారాయణస్వామి, నూతనంగా ఎంపికైన ఆర్‌బికె, వాలెంటీర్లు పాల్గొన్నారు.

ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

చిలమత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని కమ్మయ్యగారిపల్లి, కమ్మయ్యగారిపల్లితాండా, తిమ్మాడపల్లి గ్రామాలకు వెళ్లే రహదారి దుస్థితిపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొడికొండ చెక్‌పోస్టు వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు. ధర్నాలో ఆయా గ్రామస్తులతో పాటు జనసేన నాయకులు పాల్గొనడం జరుగుతుందని వారు తెలియచేశారు.

బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాలుస్తోంది..అరికట్టకపోతే అనర్థాలే

- మండల బాల్యవివాహాల నిరోధక, చైల్డ్‌లైన్ అడ్వైజరీ కమిటీల ఏర్పాటు - హాజరైన సిఐ, తహశీల్దార్, ఎంపిడిఒ

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ, తహశీల్దార్

గోరంట్ల, అక్టోబర్ 7 ప్రభాతవార్త : సమాజంలో బాలల పట్ల రోజురోజుకు వివక్షత తీవ్రరూపం దాలుస్తోందని బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు ఎక్కువవుతున్నాయని వాటిని అరికట్టలేకపోతే అనర్థాలు ఎదురవుతాయని తహశీల్దార్ రంగనాయకులు తెలియచేశారు. మండల స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీ చైల్డ్‌లైన్ అడ్వైజరీ బోర్డుల ఏర్పాటు కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశపు భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ సుబ్బరాయుడు, ఎంపిడిఒ రఘునాథగుప్తా, తహశీల్దార్ రంగనాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చైల్డ్‌లైన్ 1098 ప్రజాసేవ కదిరి వారి ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిఒ 13 తీసుకొచ్చిందని వాటి సూచనల మేరకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కమిటీ విధి విధానాలు, కమిటీ సభ్యుల బాధ్యతల గురించి సమావేశంలో తెలియచేశారు.

మండల కమిటీ ఏర్పాటు : ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా తహశీల్దార్, ఉపాధ్యక్షునిగా ఎంపిడిఒ, కన్వీనర్‌గా ఐసిడిఎస్ సూపర్‌వైజర్, కో కన్వీనర్‌గా మెడికల్ ఆఫీసర్లు బాధ్యతలు నిర్వహిస్తారని తెలియచేశారు. అయితే కమిటీ బృందం బాల్య వివాహాల నివారణపై తీసుకోవాల్సిన చర్యలను వివిధ స్థాయిలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యపరచాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు వుంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ సమన్వయకర్త శ్రీనివాసనాయుడు, వెంకటేశ్వరరావు, టీం మెంబర్ మధు, మౌనిక, లక్ష్మీప్రసన్నతో పాటు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నార

03ATP07.qxd:03ATP07.qxd 08/10/22 9:59 PM Page 1

పోలీసు, మానసిక వైద్యులతో విడియో కాన్ఫరెన్స్

ఎస్పీతో వీసీలో పాల్గొన్న మానసిక వైద్యులు, పోలీసులు

అనంతపురం క్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు సిబ్బంది, అధికారుల సమక్షంలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి జిల్లాలోని స్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎడ్లూరి ప్రభాకర్, డాక్టర్ రవికుమార్‌లచే మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టి పలు అంశాలపై అవగాహన చేశారు. దైనందిన విధుల్లో ఎలా ఒత్తిడికి గురవుతారు, ఒత్తిళ్ల నుంచి ఎలా ఉపశమనం పొందాలి, ఒత్తిడి వల్ల వచ్చే రగ్మతలు, వాటి చికిత్సలు, పరిష్కారాలపై క్షుణ్ణంగా తెలియజేశారు. పోలీసు సిబ్బంది ఒత్తిడికి దూరంగా ఉండటంతోపాటు ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడకుండా అవగాహన చేయాలని ఎస్పీ సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల భారిన పడి ప్రజలు అర్థాంతరంగా తనువులు చాలించకుండా చైతన్యం చేయాలని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ప్రముఖ మానిసక వైద్య నిపుణులు డాక్టర్ ఎడ్లూరి ప్రభాకర్, డాక్టర్ రవికుమార్, పోలీసు ఆసుపత్రి డాక్టర్ వెంకటేశ్వం ప్రసాద్, జిల్లా పోలీసు అధికారులసంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, శ్రీనివాసులునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాన్ని ఓదార్చిన మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు

రైతు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కల్యాణదుర్గం నియోజకవర్గం బట్టువానిపల్లి గ్రామానికి చెందిన వెంకటేషులు అనే రైతు పంటలు సరిగా పండక, పెట్టుబడులు రాక, అప్పుల బాధతో గత నెల 30వ తేదిన తన పొలంలో పురుగులమందు తాగి బలవన్మరణానికి పాల్పడగా, చట్టుపక్కల రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, వారు వెంటనే బెంగుళూరుకు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం వెంకటేషులు భౌతికకాయాన్ని బట్టువానిపల్లి గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు సందర్శించి, పూలమాలతో నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

12వ తారీకు లోపు ఈకెవైసి చేయించుకోండి

-జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్

రైతులతో వినతిపత్రం స్వీకరిస్తున్న జిల్లావ్యవసాయశాఖ అదికారి చంద్రనాయక్

బుక్కరాయసముద్రం అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఖరీఫ్‌సాగులో సాగుచేసిన ప్రతి పంటను రైతులు తప్పని సరిగా ఈ నెల 12వ తేదిలోపు ఈకెవైసి చేయించుకోవాలని జిల్లావ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఈకెవైసీ చేయించుకుంటే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైస్సార్ ఉచితపంటభీమా, సున్నా వడ్డీ రుణములు,పంటనష్టపరిహారం,తోపాటు ఇతర పథకాలు వర్తిస్తాయన్నారు. ఈకెవైసి చేయనిచో వారికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు వర్తించవన్నారు. సకాలంలో వర్షాలు పడి పంటలు ఆశా జనకంగా ఉన్నాయన్నారు. పంటలతో పాటు బోరు బావులు,చెరువుల్లో కూడ నీళ్ళు ఉన్నాయన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రం నుండి పంటలకు సంబందించి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. రైతులకు కావాలసిన ఎరువులు అన్నిరకాలు రైతుభరోసాకేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ క్రాప్‌కు సంబందించి సోషల్ ఆడిట్‌ను 13వతారీనుండి 16తేదివరకు రైతుభరోసాకేంద్రంలో ఉంచుతామన్నారు. రైతులు సాగుచేసిన పంటలను ఈకెవైసి చేయించుకున్న తరువాత నమోదుచేసినారోలేదా సరిచూసుకోవాలన్నారు.అనంతరం పంట నమోదు కార్యక్రమంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు,టెక్నికల్ ఏవో శంకరలాల్,వెంకటకూమార్,మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,ఉద్యాన అసిసెంట్ నవ్య పాల్గొన్నారు.

వైఎస్ఆర్ షాదీ తోఫా సద్వినియోగం చేసుకోండి

- నగర మేయర్ మహ్మద్ వసీం

వైఎస్ఆర్ షాదీ తోఫా గురించి తెలియజేస్తున్న మేయర్

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

వైఎస్ఆర్ షాదీ తోఫా సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ మహ్మద్ వసీం సూచించారు. నగరంలోని అరవింద్ నగర్ మసీదు ఈమామూర్‌లో శుక్రవారం నగర మేయర్ మహ్మద్ వసీం వైఎస్ఆర్ షాదీతోఫా పథకం గురించి వివరించారు. అదే విధంగా నగరంలోని అన్ని మజీదులలో వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు అండగా నిలవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ షాదీతోఫా పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ముస్లిం మైనార్టీలకు వివాహ ప్రోత్సాహం కోసం లక్ష రూపాయలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. మసీద్‌ల ద్వారా అర్హులందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ బాబాఫకృద్దీన్, నాయకులు ఖాగజ్‌ఘర్‌రిజ్వాన్, వేముల నదీమ్ అహ్మద్, ఎ1రఫీ, గఫూర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాకు అంతరాయం

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ ద్వారా నగర ప్రజలకు సరఫరా చేసే తాగునీరు మెయిన్ పంపింగ్ లైన్ కైలాసం రోడ్డు నడిమి వంక వద్ద లీకేజ్ కారణంగా మరమ్మత్తులు జరుగుతున్న కారణంగా శనివారం రోజు కూడా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

కాలవకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలం, డేగల

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

కాలవకు పూల బొకేను అందిస్తున్న డేగల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో, తెలుగు దేశం పార్ట రాష్ట్ర కార్యదర్శి, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, టీడీపీ నాయకులు ఎస్సీ సెల్ నాగరాజు, బోయ నాగముని, దండు విజయ్‌కుమార్, చెంద్రాయుడు, సుదర్శన్‌నాయక్, శీనానాయక్, కృష్ణనాయక్, చిరంజీవి తదితర్లులు కలిసి ఆయనకు పూల బొకేను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గజమాలతో సన్మానం

కాలువ, కేశవరెడ్డి, దండులను గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

మాజీ మంత్రి అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిది దండు శ్రీనివాసులు, పూల బొకేను అందించి గజమాలతో ఆయనను సన్మానించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, డేరంగుల శంకరయ్య, ఎం.ఆదినారాయణ, బెస్త నారాయణస్వామి, కాలయ సురేష్ యాదవ్, మహ్మద్‌గౌస్, బెస్త అమర, శ్రీరాములు, ముని, రాజు, శివ, కాయల శివశంకర్, బాబావలి, సర్పయాజు, పోతులయ్య పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో పర్మినెంట్‌గా చోటు

హర్షం వ్యక్తం చేస్తున్న అపుస్ సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

అపుస్ ఉమ్మడి జిల్లాల సమావేశం స్థానిక సరస్వతి విద్యా మందిరం అనంతపురంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ వేంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశంలో అపుస్ కార్యకర్తలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో స్థానం సంపాదించడం కోసం అకుంఠిత దీక్షతో కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.శ్రావణ్‌కుమార్‌కి ప్రధాన కార్యదర్శి బాలాజీకి సహకరించిన ప్రభుత్వ పెద్దలకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారకులైన ప్రముఖులందరికీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పక్షాన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రదాన కార్యదర్శి ఎర్రి స్వామి, సత్యసాయి జిల్లా ప్రదాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి అరవింద్, గుప్తా, జిల్లా బాధ్యులు గిరి, పిఎస్‌పి నాయుడు, పవన్, హర్ష, మల్లికార్జునరెడ్డి, కారుమంచి నరహరి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వ్యవసాయ సలహా కమిటీ సమావేశం

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ చిన్నమ్మ

మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో శుక్రవారం గ్రామస్థాయి వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అన్ని రైతు భరోసా కేంద్రాలకు ప్రత్యేక అధికారులు హాజరయ్యారని, వాలెంటీర్లకు కియోస్కోపై శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదుకు సంబంధించి ఇకెవైసి జరుగుతోందన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులందరూ ఇకెవైసి పూర్తి చేయించుకోవాలని, పంట నమోదు జాబితా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని ఆమె వ్యవసాయ సిబ్బందికి సూచించారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పంట నమోదును ఉద్యాన అధికారి, వ్యవసాయ అధికారి వెరిఫికేషన్ చేశామని ఆమె తెలిపారు. ఇంకా ఎవరైనాపంట నమోదు చేసుకోకపోతే 10వ తేదిలోపు నమోదు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇకెవైసి పొందిన రైతులకు ఆమె రసీదులను అందజేశారు.

మచ్చా దత్తారెడ్డి మెరుపు బ్యాటింగ్

- కలకత్తాపై ఆంధ్ర విజయం

- అండర్-19 అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు కలకత్తాలో

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

మచ్చా దత్త రెడ్డి

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలకత్తాలో జరుగుతున్న అండర్ 19 వినుమంకడ్ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఆంధ్ర జట్టుబోని చేసింది. కలకత్తాలో జరిగిన ఆంధ్ర-కర్ణాటక మధ్య పోటీ జరిగింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెచ్ మచ్చా దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో ఆంధ్ర జట్టు కర్ణాటక జట్టుపై ఘన విజయవం సాధజంచింది. మచ్చా దత్తరెడ్డి అద్భుతమైన బ్యాటింగ్ 73 బంతుల్లో 76 పరుగులు సాధించారు. అందులో 8 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టారు. గ్రౌండ్ నలుమూలల మచ్చ దత్తరెడ్డి అద్భుతమైన బ్యాటింగ్‌తో పరుగుల వరద సృష్టించారు. మచ్చ దత్తారెడ్డి బ్యాటింగ్ ఆకట్టుకుంది. మొదటి వికెట్ రేవంత్‌రెడ్డి దత్తారెడ్డి 135 పరుగులు సాధించి విజయానికి పునాదులు వేశారు. ప్రముఖ ఉద్యమ నాయకుడు మచ్చా రామలింగారెడ్డి కుమారుడే మచ్చ దత్తరెడ్డి. కోల్‌కత్తాలో జరుగుతున్న అంతర్ రాష్ట్ర అండర్ 19 క్రికెట్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక 222 పరుగులకు ఆల్‌ఔట్ అయ్యారు. అందులో రోషన్ 43, విశాల్ 39, ప్రభాకర్ 29, మిజయరాజ్ 27, రాజ్వీర్ 27 పరుగుల చొప్పున చేశారు. ఆంధ్ర బౌలర్‌లు హేమంత్‌కుమార్ నాలుగు వికెట్లు, రాహుల్3 వికెట్లు, మల్లికార్జున ఒక వికెట్ తీశారు. అనంతరం 223 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన ఆంధ్రజట్టు కేవలం మూడు వికెట్లు కోల్పోయి విజయానికి కావాల్సిన పరుగులు సాధించింది. ఆంధ్ర జట్టులో తర్వాత బ్యాటింగ్ దిగిన ఆంధ్ర జట్టు 226 పరుగులు సాధించి విజయ ధంక మ్రోగించింది. ఆంధ్ర జట్టులో ఎంకె దత్తారెడ్డి 73 బంతుల్లో 76 పరుగులు సాధించి మెరుపు బ్యాటింగ్‌ను కనబరిచారు. అలాగే కె.రేవంత్‌రెడ్డి 55 పరుగులు, వెంకట రాహుల్ 35 పరుగులు, తేజ 33 పరుగులు చేశారు. రేపు రెండవ మ్యాచ్ అక్టోబర్ 8వ తారీఖున ఆంధ్ర, బీహార్ జట్లు తలపడనున్నాయి. 14వ తేది వరకు కలకత్తాలో లీగ్ పదద్తఇలో ఈ పోటీలు జరుగుతాయి. మొదట మ్యాచ్ విజయవంతో ఆంధ్ర జట్టు నూతన ఉత్సాహం రెండో మ్యాచ్ తలపడనుంది.

రాష్ట్రప్రజలకు క్షమాపణ చెప్పి ఏపిలో అడుగు పెట్టాలి

- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఢిల్లీలో మద్యం కుంభకోణంలో తమ కుటుంబీకుల అరెస్టు భయంతోనే హడావుడిగా కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా ప్రకటించారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం స్థానిక బిజెపి నేతలతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో మద్యం కుంభకోణంలో కెసిఆర్ కుటుంబీకుల ప్రమేయం బయట పడటంతో ఆ కేసు నుంచి దృష్టి మల్లించేందుకు కెసిఆర్ జాతీయ పార్టీగా టిఆర్ఎస్‌ను ప్రకటించి తాను జాతీయ పార్టీగా ప్రకటించాను కాబట్టే తమ కుటుంబీకులపై కేసులు పెట్టారని కప్పిపుచ్చుకునే ప్రయత్నాననికి కెసిఆర్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అదే విధంగా ఓట్లు, సీట్లు, పదవుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజనకు కారకుడైన కెసిఆర్ నేడు ఏ మొహం పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని ఆయన ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా ద్రోహం చేసిన కెసిఆర్ ఎపిలో ఎలా అడుగు పెడతారని నాడు తెలుగు తల్లికి అవమానం చేసిన కెసిఆర్ తెలుగు తల్లికి క్షమాపణ చెప్పి ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌తో ఉన్న వివాదాలనే కెసిఆర్ పరిష్కరించ లేక పోతున్నారని, జాతీయ స్థాయిలో మిగిలిన పార్టీలను ఎలా మెప్పిస్తారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితుల గణాంకాలకు భారత ప్రభుత్వ గణాంకాలకు పొంతన లేదని 12 నెలల్లో చేయాల్సిన అప్పులను ఆరు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పే వాటికి ఆచరణలో చేసే వాటికి పొంతన లేదని జీతాలు రాక ఉద్యోగులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి చిరంజీవిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేశ్వరరెడ్డి, బిజెపి నేతలు లలిత్‌కుమార్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

వైద్య చికిత్సలు అందజేస్తున్న సిబ్బంది

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆచార్యఎండ్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని మదర్ థెరిస్సా ట్రస్టులో ఉన్న మానసిక వికలాంగులు, మానసిక వ్యాధి గ్రస్తులకు, ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలలో, మానసిక ఆరోగ్యమును పెంపొందించడంలో భాగంగా ఉచితంగా చికిత్స చేసి ఉచిత వైద్యాన్ని న్ఞ, ఉచితమందులను డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ అందించారు. గుంతకల్లు పట్టణంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో మతిస్థిమితం కోల్పోయిన అనేక మంది మహిళలకు మదర్ థెరిస్సా ట్రస్టు అత్యంత మానవత్వంతో వసతి, భోజన సౌకర్యాలను, ఉచిత చిక్సితలను అందిస్తుందని, వారిలో మానసిక ధైర్యాన్ని నింపడానికి, మానసిక రోగాలను రూపు మాపడానికి, మానసిక వికాసాన్ని కలిగించడానికి ఇండియన్ సైకియాట్రి సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించామని డాక్టర్ ప్రభాకర్ తెలిపారు.

చాపట్ల చెరువులో గంగమాతకు పూజ

గంగపూజ కార్యక్రమంలో తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి.ఎంపిపి

రాప్తాడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని చాపట్ల గ్రామంలోని చెరువు 38 సంవత్సరాల తరువాత కృష్ణా జలాలతో నిండి పోయి మరువ పారు తోంది. ఈ సందర్భంగా శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం వైసీపీ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మీసత్య నారాయణరెడ్డి, జెడ్పిటిసి పసుపుల హేమావతి, ఆది మండల కన్వీనర్ జూటూరు శేఖర్ లు గంగమాతాకు కొబ్బరి కాయలు కొట్టి,పసుపు కుంకుమ, పూలు గంగాజలానికి సమర్పించి పూజలు నిర్వహించి మొక్కకున్నారు.

ఇంటి పట్టాలు రద్దుచేశాం వాటి జోలికి వెళ్తే కేసులు పెడుతాం..!

దళితులకు ఇచ్చిన ఇంటి పట్టాలు రద్దుచేసి..అగ్ర కులాలకు పట్టాల..?? ఇంటి పట్టాలు కోసం బి.యాలేరు దళితులు ఆందోళన చేపట్టిన వైనం

పట్టాలు కోసం అందోళన చేస్తున్న బి.యాలేరు దళితులు

ఆత్మకూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు లేని దళితులకు అప్పటి మంత్రి పరిటాల సునీత అధికారులతో మాట్లాడి బి.యాలేరు గ్రామ దళితులకు 246 మందికి ఇంటి పట్టాలు కేటాయించగా,వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత దళితులకు ఇచ్చిన ఇంటి పట్టాలును రద్దుచేశారని బి,యాలేరు దళితులు ఆవేదన వ్యక్తంచేశారు.శుక్రవారం దళితులు తమకు ఇచ్చిన ఇంటి స్థలాల్లో బండలు నాటుతుంటే పోలీసులు,రెవెన్యూ అధికారులు అడ్డుకోవడంతో పాటు,ఇంటి పట్టాలు రద్దుచేశాం,వాటి జోలికి వస్తే కేసులు పెడుతాం అని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.మాకు ఇంటి స్థలాలు స్వాధీనం చేసే వరకు ఆందోళన చేస్తామన్నారు.మా ఆధీనంలో ఉన్న స్థలంలో అక్రమంగా సచివాలయంను ఎ ఎల్ఎ నిర్మింపజేశారన్నారు.ఈ విషయంను ఎస్‌సి కమీషన్ ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లితే,దళితులకు ఇచ్చిన పట్టాలపై మీ పెత్తనం వద్దని అనంతపురం ఆర్‌డిఓకు హెచ్చరించి,సమస్యను పరిష్కారించాలని ఆదేశాలు చేసిన తమ సమస్య తీరలేదన్నారు.శాంతియుతంగా దళితులుకు ఇచ్చిన పట్టాలలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటుండగా పోలీసులు వచ్చి ఆందోళన విరమించాలని కోరిన వారు మాకు అధికారులపై నమ్మకం లేదని దళితులు చెప్పారు. మాకు న్యాయం జరిగే వరకు ఆందోలన విరమించుకోమని పట్టుబడటంతో తహశీల్దార్ పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో తలుపూరు రాజు,దాదులురి,గ్రామ దళితులు పాల్గొన్నారు.

అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం

- సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

కార్యక్రమంలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

పోలీసు వెల్ఫేరే పురస్కరించుకుని జిల్లాలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి స్తానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 2021, 2022 సంవత్సరాలలో వివిధ కారణాలతో అమరులైన 25 మంది పోలీసుల కుటుంబాలలో 20 మంది కుటుంబ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన, వివిధ కారణాలతో అసువులు బాసిన సిబ్బంది కుటుంబాలకు పోలీసు శాఖతోడుగా ఉంటుందని, అధైర్య పడవద్దని ఎస్పీ భరోసా కల్పించారు. ఆయా కుటుంబాలకు అందాల్సిన బెనిఫిట్స్‌ను సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన బెనిఫిట్స్ అన్ని అందేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. కారుణ్య నియామకాలకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసి త్వరితగతిన ఆ ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, హనుమంతు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, బి.సూపరింటెండెంట్ శ్రీనివాసులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, శ్రీనివాసులునాయుడు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ అలర్ట్..

అనంతపురం క్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఈ మధ్యన మీ స్నేహితుడి ఫోటో ఉన్న కొత్త వాట్సాప్ నెంబర్ నుంచి మీకు మెసేజ్ వచ్చి అర్జెంట్‌గా డబ్బులు వేయమని అడిగారా.. మీరు ఆ మెసేజ్‌ని నమ్మి అతను చెప్పిన నెంబర్‌కు డబ్బులను పంపారా..అయితే మీరు సైబర్ నేరగాళ్ల వలలో పడినట్లే జాగ్రత్తగా ఉండాలని అనంతపురం ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు సామాజిక మాధ్యమాలలో ఉంచిన ఫోటోలను మొదటగా డౌన్‌లోడ్ చేసుకుని ఆ ఖాతాకు ఉన్నటువంటి ఫ్రెండ్స్ లిస్ట్‌లోని నెంబర్‌లను సేకరిస్తారు. ఆ తర్వాత ఒక నెంబర్‌పై వాట్సాప్ అకౌంట్‌ను క్రియేట్ చేసుకుంటారు. అలా క్రియేట్ చేసుకున్న వాట్సాప్ అకౌంట్‌కు ముందుగా డౌన్‌లోడ్ చేసుకున్న ఫోటోను డిపిగా ఉంచుతారు. ఆ తర్వాత మొదటగా సామాజిక మాధ్యమాల నుంచి సేకరించిన ఫ్రెండ్స్ లిస్ట్‌లోని నెంబర్‌లకు వాట్సాప్ ద్వారా తమ కుటుంబ సభ్యులను ఆసుపత్రిలో చేర్చామని, అర్జెంట్‌గా డబ్బులు అవసరం అంటూ డబ్బులను ఫోన్ పే లేదా గూగుల్ పే నెంబర్‌కు పంపమని ఒక మెసేజ్‌ను పంపుతారు. అలా పంపిన మెసేజ్ చూసిన వాళ్లు నిజంగానే డబ్బులు అవసరం ఉన్నాయేమోనని భావించి డబ్బును పంపుతారు. అలా పంపిన తర్వాత మీకు అవసరమైన మీ డబ్బుల గురించి మీ స్నేహితుడిని ప్రశ్నించగా అసలు జరిగిన మోసం గురించి మీకు అర్థం అవుతుంది. కావున ప్రజలు ఇటువంటి మెసేజ్‌లకు స్పందించకుండా ఒక్కసారి ఫోన్‌చేసి విరవాలను కన్నుకుని తర్వాత స్పందించాలని సూచించారు. ఇలా ఎవరైనా మోసపోతే సైబర్‌క్రైం వెబ్‌సైట్‌లోగాని 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప విజ్ఞప్తి చేశారు.

వంకకు

04ATP13.qxd:04ATP13.qxd 08/10/22 10:23 PM Page 1

బోర్డు సభ్యుల సమావేశానికి హాజరైన ఎంపి తలారి రంగయ్య

బోర్డు సభ్యుల సమావేశంలో ఎంపి తలారి రంగయ్య

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువిశ్వవిద్యాలయంలో శుక్రవారం బోర్డు సభ్యులతో విశ్వవిద్యాలయ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ బోర్డు మెంబర్లలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ఉండటంతో ఆయన అధికారిక విధులకు హాజరయ్యారు.

గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే

- ప్రజాధరణ చూసి ఓర్వలేకే ప్రభుత్వంపై విమర్శలు
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత

మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

దేశంలోనే లబ్దిదారుల గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. నగరంలోని 38వ డివిజన్‌లో స్తానిక కార్పోరేటర్, మేయర్ మహ్మద్ వసీంతో కలిసి శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార క్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో సంక్షేమ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ టీడీపీ పాలనలో తిరగాల్సిన పరిస్థితి నెలకొని ఉండేదన్నారు. అర్హులకు కాకుండా కేవలం తమ పార్టీ సానుభూతి పరులకు, తమకు డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలను అందిస్తూ అడుగడుగునా నాటి టీడీపీ పాలకులు అవినీతికి పాల్పడే వారన్నారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థ, వార్డు వాలెంటరీ వ్యవస్థను తీసుకొచ్చి పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్దిదారుల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. నేడు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఏ ఇంటి వద్దకు వెళ్లినా ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా అవినీతి లేకుండా తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని లబ్దిదారులు ఆనందంగా చెబుతున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన, వైసీపీ ప్రభుత్వంపైన ప్రతిపక్ష టీడీపీ రోజుకొక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా మద్దతుతో 2024లో కూడా మరోమారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురామ్, మైనార్టీ నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కాగజ్‌ఘర్ రిజ్వాన్, ఖాజా, చింతకుంట మధు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్ని రంగాల్లో విఫలమైన వైకాపా ప్రభుత్వం

- సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

సమావేశంలో ప్రసంగిస్తున్న బి.కె. పార్థ, మాజి ఎమ్మెల్సీ గుండుమల

అమరాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని రంగాల్లో వైకాపా ప్రభుత్వం విఫలమైనట్లు అందుకు ప్రత్యామ్నాయంగా రాజకీయ మార్పు తథ్యమని సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని మాజీ ఎంపిపి కృష్ణమూర్తి నూతన గృహ ప్రవేశానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా కార్యదర్శి నరసింహా మూర్తి ఇంటి ఆవరణంలో రాష్ట్ర కార్యదర్శి డా. శ్రీనివాసమూర్తి, మండల అధ్యక్షులు శివరుద్రప్ప ల సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్థసారథి మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వచ్చిన ముఖ్యమంత్రి జగన్ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా , నాలుగు లక్షల వాలంటీర్ పోస్టులను యువతకు అన్యాయం చేసారన్నారు. డిఎస్సీ ఊసే లేదన్నారు. గతంలో చంద్ర బాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసు కోచ్చి 50వేలమందికి ఉపాధి కల్పించారన్నారు. దాదాపు 670 ఎకరాలలో రూ. 13 వేల కోట్లతో కియాతోపాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పడితే.. నేడు కొన్ని అనుబంధ సంస్థలు వెనక్కుపోతున్నాయన్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో లేపాక్షి నాలెడ్జి హబ్‌ను ఏర్పాటు చేసి .. అందులో కూడా అవినీతి కంపు కూరుకుపోతోందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ఒక్క చాన్స్ నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ప్రజావేదికతో కూల్చడం మొదలు పెట్టి.. ప్రతి పక్ష నాయకులపై దౌర్జన్యం చేయడం, కేసుల పెట్టడం పైనే దృష్టి సారించిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగానీ, వైకాపా ఎమ్మెల్యేలు గానీ పోలీసులు లేనిదే కార్యక్రమాలు జరుపలేని స్థితిలో ఉన్నారన్నారు. దేశంలోనే రాజధాని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కొనసాగుతుండటం.. వీరి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలను ప్రతి ఒక్కరూ చాలెంజ్‌గా తీసుకుని టిడిపి అభ్యర్థి పులవెందల రాంగోపాల్‌రెడ్డిని గెలుపుకు కృషి చేయాలన్నారు. ఇది సెమిఫైనల్‌గా తీసుకుని విజయం సాధిస్తే ఫైనల్ గేమ్ నందు ఎమ్మెల్యే, ఎంపి ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమన్నారు. డా. శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ గుంటూరులో బిపి మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దిమ్మను కార్పొరేషన్ ధికారులు అనుమితిలేదని తొలగించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాలకు అనుమతి ఉందా అని అధికారులను ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి నరసింహామూర్తిమాట్లాడుతూ రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాధాకృష్ణ, భక్తర్, జయకుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ మల్లీకార్జున, సుబ్బరాయుడు, మనోహార్, గొల్లమారన్నపల్లి రామచంద్ర, రఘుయాదవ్, నవీన్, నాగరాజు, లోకేష్, ధనుంజయ్య, మారుతి ప్రసాద్, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

సాయి షష్టి పూర్తి కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించిన పీటాధిపతులు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న స్వామిజీ, పక్కన్న సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయికుమార్

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 15వ తేది నుంచి 20వ తేది వరకు సాయిట్రస్టు ఆధ్వర్యంలో సాయిషష్టిపూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం విశాఖ పట్టణంలోని విశాఖ శారద పీటం పీటాధిపతి స్వరూపనందేంద్ర స్వామి, ఉత్తరధికారి స్వాత్మనందేంద్రస్వామిలచే పోస్టర్లను ఆవిష్కరింప జేశారు. ఈసందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి షష్టిపూర్తి చేసుకుంటున్న జంటలకు మంగళశాసనం చేశారు. వృద్ధులు మన జాతీయ సంపద అని వారియొక్క అనుభవాలు, జీవితపాటల నేటి యువతకు ఎంతో ఉపయోగాయుక్తంగా ఉంటాయని వారు విజ్ఞాన కేంద్రాల వారి జీవితంలో 60 సంవత్సరంలో ఉగ్ర రథశాంతి, షష్టిపూర్తి చేసుకోవడంతో మిగిలిన జీవిత కలం ఆయుఆరోగ్యాలతో ఉంటారని మన భారత సనాతన సంప్రదాయంలో ఉన్నటువంటి ఈ వంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సాయి ట్రస్టును ఆశీర్వదించారు. విజయవాడలోని సీతనగరంలో విజయకీలాద్రి క్షేత్రంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు కూడా సాయిట్రస్ట్ నిర్వహిస్తున్న షష్టిపూర్తి కార్యక్రమానికి, పాల్గొంటున్న దంపతులకు అనేక మంగళ శాసనాలు చేశారు. ఈసందర్భంగా స్వామిజి మాట్లాడుతూ.. మనిషి జీవితంలో 60 సంఖ్యఉ ఎంతో ప్రాముఖ్యత ఉందని 60సెకండ్లు ఒక నిమిషం అని 60 నిమిషాలు ఒక గంట అని తెలుగు పంచాంగంలో సంవత్సరాలు 60 అని, కలియుగంలో ప్రతి మణిషి ఆయుర్ధాయం 120లు అని అందులో అర్ధభాగమే షష్టిపూర్తి అని ఈ సమయంలో మనిషిలో ఎన్నో రకాలు మార్పులు సంభవిస్తాయని అందుకే హిందూ సంప్రదాయంలో ఉగ్రరథశాంతి, షష్టిపూర్తి అనే పండుగను ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమాన్ని ఎన్ని జంటలకు వారి పిల్లలు లాగా ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్న సాయిట్రస్టు అభినం దిస్తూ మంగళవారం శాశనం చేశారు. అనంతరం సాయి ట్రస్టు అధ్యక్షులు విజయసాయికుమార్ మాట్లాడుతూ.. ఈనెల 15నుంచి 20వరకు ఈకార్యక్రమం నిర్వహిస్తు న్నామని 15,16వతేదీల్లో తమిళనాడులోని తీరుకడయు ర్ ఉగ్రరథశాంతి కార్యక్రమాన్ని మేము సంధాన కర్తలుగా ఉంటూ నిర్వహిస్తామని అనంతరం 18వతేదిన మహా న్యాసపూర్వకరుద్రాభిషేకం, నవగ్రహపూజ, షిర్డిసాయి బాబాకుపూజ, 19వతేదిన కలిశస్థాపన,గణపతి హోమం, మృత్యుంజయహోమం, ఆయుషు హోమం, దేవరకొండ బాలాజీ శర్మ, గరుడాద్రి సురేష్‌శర్మ, మరికొంత మంది రుత్వికుల పర్యవేక్షణలో రుగుతాయని 20వ తేదిన టిటిడి కళ్యాణ మండపంలో దేవత కళ్యాణం, షష్టిపూర్తి కార్యక్రమం జరుగుతాయని ఆయన తెలిపారు.

మంచి మనసున్న జగనన్నను మళ్ళీ సిఎంను చేసుకుందాం...

-ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

సంక్షేమ పథకాలగురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెలే పద్మావతి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికి సంక్షేమపథకాలతో ఎన్నోరకాలుగా సాయపడుతున్న మంచి మనసున్న మనజగన్నను మళ్లీ గెలిపించుకుందామని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఇన్ని సంక్షేమ పథకాలు చెప్పినవి చెప్పినట్టూగా ఒక క్యాలెండర్ ప్రకారం అమలవుతున్నది దేశం మెత్తంమీద జగన్న పరిపాలనలో ఉన్న ఆంధ్ర రాష్ట్రమే నన్నారు. 14 సంవత్సరాలు పరిపాలించానని గర్వంగా చెపుకొనే చంద్రబాబు ప్రజలమద్యలో తిరిగారా, ఎన్నికల సమయంలో ప్రజలమద్యలోకి వచ్చి ఓట్లకోసం డ్రామాలు ఆడటం ఉత్తుతిహామీ లివ్వటం ప్రజలను మభ్యపెట్టడం ఓట్లు దుండుకొని పోవడం మళ్లీ గెలిచిన తరువాత ఐదేళ్ళకు గానీ కనిపించేవారు కాదన్నారు. జగనన్న పార్టీ ఎమ్మెల్యేలు అందరూ ఎలాజనం మద్య తిరుగుతున్నారో ప్రజలు గమనించాలన్నారు. సంక్షేమ పథకాలు వైయస్సార్ పించన్, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, జగనన్న అమ్మఒడి, తదితర పథకాలు అందుతున్నాయలేదాని ఇండ్లు ఇండ్లు తిరిగి పథకాలగురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ నాగరత్న, ఎంపిపి సునీత, జడ్పిటీసి నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, వైసిపి నాయకులుఆలూరి రమణరెడ్డి , ఎర్రిస్వామిరెడ్డి , ముత్యాలుశీనా, పూలనారాయణస్వామి, నందినేని మల్లి, ఎంపిటిసిలు వెంకటలక్ష్మి, సిరీశా, కాలవ నారాయణస్వామి, వైస్ ఎంపిపిలు రామ్‌గోపాల్, లక్ష్మినారాయణ, మండలతపావీల్దార్ మోహన్‌కుమార్, ఎంపిడిఓ తేజోత్స్న, డీలరు కుళ్ళాయప్ప, పురుషోత్తం, జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, మనేరికొండమ్మ, బయపరెడ్డి, డీలర్ భాస్కర్, గాంధీనగర్ ప్రసాద్, బుల్లేఈశ్వరయ్య, పూలరంగా, తోపాటు వివిధశాఖల అదికారులు, వాలంటరీలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హావిలా జెస్సికా ను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఆశీర్వదిస్తున్న ప్రభుత్వ విఫ్ కాపు

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

పట్టణంలోని 29 వ వార్డులో గద్వాల యల్లమ్మ గుడి దగ్గర వైజాక్ రవి వైజాగ్ రిబ్కా నివాసం నందు వైజాక్ రవి దంపతుల కూతురు హావిల జెస్సికా ఓని ఫంక్షన్, వారి స్వగృహం నందు జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, వైసీపీ రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి లు హాజరై దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి పల్లేపల్లి అజయ్ పాటిల్, అలాగే రాయదుర్గం మునిసిపల్ కౌన్సిలర్లు, 11 వార్డు కౌన్సిలర్ గౌని లావణ , గౌని శ్రీరామ్‌రెడ్డి, 9 వార్డు కౌన్సిలర్ అవర రేఖ, 10 వార్డు కౌన్సిలర్ ఏటూరి అనిత, 1వ వార్డుకౌన్సిలర్ భీమనపల్లి నాగవేణి , భీమనపల్లి దివాకర్, 4 వార్డు శ్రీనివాస్‌రెడ్డి, 12 వార్డు కౌన్సిలర్ బండి అజయ్, కోఆప్షన్ సభ్యులు కడ్డిపూడి నజీర్ , 3 వార్డు పద్మావతి, వార్డు కౌన్సిలర్లు వైసీసీ నాయకులు , కార్యకర్తలు శ్రేయోభిలాషులు వైసీపీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు అందించారు. అలాగే కుటుంబ సభ్యులు భీమనపల్లి రామస్వామి, సులోచన, త్రివేణి, సుమలత, చంద్ర, కోమలి, నవీన్, అల్తాప్, మల్లారెడ్డి, జానకిరామ్, రామాంజినేయులు తదితరులు విచ్చేసి హావిలా జెస్సికను ఆశీర్వదించారు.

మళ్లీ సిఎంగా జగన్ రావాలి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తూ ప్రజా దరణ చూరగొంటున్న జగన్‌ను మళ్లీ సిఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం యాడికి పట్టణంలోని ఆసుపత్రికాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు రేషం దండ వేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ఫించన్, విద్యాదీవెన, నేతన్ననేస్తం, అమ్మఒడి, ఇలా వివిధ రకాలుగా అందిన లబ్దిని మహిళలకు వివరిస్తూ ముందుకు సాగారు. జగన్ మళ్లీ సిఎంగా అయ్యేందుకు మీరు దివించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్ఆర్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే కాలనీలోని పలు సమస్యలను విన్నారు. పథకం రానివారికి వాలంటీర్ల ద్వారా తెలుసుకుని తిరిగి వారికి వర్తించేవిధంగా చేయాలని ఆదేశించారు. పలు చోట్ల డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, పేరం వెంకటరామిరెడ్డి, శివప్రసాద్, తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఒ వెంకటేష్, ఎంపిటిసిలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రేషం దండ వేస్తున్న స్థానికులు

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

- ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు విస్తృతంగా అవగాహన కల్పించండి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ , పాల్గొన్న అధికారులు దృశ్యం

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త

జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఔత్సాహికత యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు శుక్రవారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డిఐఇపిసి) సమక్షా సమావేశంను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జగనన్న బడుగువికాసం, పిఎంఇజిపి క్రింద ఎస్‌సి, ఎస్‌టి, మహిళా పారిశ్రామిక వేత్తలకు తయారీ పరిశ్రమలకు రూ.50 లక్షల వరకు సేవారంగంలో పరిశ్రమల ఏర్పాటుకు రూ.20 లక్షల వరకు రుణ సహకారం ఉందన్నారు. సింగిల్ డెస్క్ పోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, అనుమతులను వేగవంతం చేయాలని, జిల్లాలో జగనన్న బడుగు వికాసం క్రింద 7 యూనిట్లకు గాను సర్వీస్ సెక్టార్ నందు వివిధ రాయితీలు మంజూరు చేయాలన్నారు. భద్రతా ప్రమాణాలు, నియమనిబంధనల గురించి ఈ నెల 10వ తేదిన తనకు తెలియజేయాలని సహాయ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అర్హతను అనుసరించి రీసోర్స్ పర్సన్‌ను ఎస్‌సి, ఎస్‌టి వర్గాల ప్రజలను నియమించాలని, అర్హత డిగ్రీ చదివిఉండాలని, బ్యాంకింగ్ లోన్ కరస్పాండింగ్ అనుభవం కలిగి ఉండాలని, ఈ అర్హతలు పాటించాలన్నారు. అందుకు ఉద్యాన వన శాఖ అధికారులు ప్రత్యేక బాధ్యత వహించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నందు ఎస్‌సి, ఎస్‌టి ప్రజల నుండి రీసోర్స్ అభ్యర్థి ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ప్రతినిధి ఉషచరణ్, ఎపిఐఐసి ప్రతినిధి కె.మురళీమోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయినాథ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి రాజశేఖర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, అగ్నిమాపక అధికారి శంకర్ ప్రసాద్, కర్మాగారాల అధికారి ఎ.కేశవ, సహాయ లేబర్ ఆఫీసర్ సూర్యనారాయణ, కమిటీ మెంబర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న సంధ్యారాణి కుటుంబానికి పరామర్శ

- ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

బాధితరాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి, జడ్పి చైర్మన్ గిరిజమ్మ

తనకల్లు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

తనకల్లు మండలం, బొంతలపల్లి గ్రామం ఎర్రబెల్లికి చెందిన ఇంటర్మీడియెట్ చదువుతున్న సంధ్యారాణి నల్లచెరువు మోడల్ స్కూల్ ఇంటర్మీడియెట్ చదువుతున్న అమ్మాయి నిన్నటి రోజు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి.సిద్దారెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే ఆ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటర్మీడియెట్ చదువుతున్న సంధ్యారాణి ఒక తెలుగు దేశం పార్టీకి చెందిన ఇంతియాజ్ అనే వ్యక్తికి ఫేస్‌బుక్ ద్వారా పరిచయమై, ఆయన చేసిన రకరకాలైన వేదింపులకు, బెదిరింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరం అన్నారు. మంచి విద్యా వంతురాలు చురుకైన విద్యార్థిని ఆ కుటుంబం కోల్పోవడం చాలా బాధ కలిగిస్తుందన్నారు. విద్యార్థిని వేదింపులను భరించలేక సెల్ఫీ వీడియో తీసుకుని మరణించిన పరిస్థితి ఈ రోజు చూశామన్నారు. ఎవరు ఈ ఇంతియాజ్ అని ఒకసారి చూస్తే తెలుగు దేశం పార్టీ వ్యక్తి అని, ఇది మొదటిసారి కాదని ఇదివరకే రెండు మూడు కేసులు ఉన్నాయని వీటన్నింటినీ తీవ్రంగా ఖండిస్తున్నామని ఇప్పటికైనా మేల్కొని ఇలాంటి నేరస్తులను ప్రోత్సహించే వ్యక్తులకు పార్టీ నుంచి తొలగించాలన్నారు. నేడు ఇలాంటి దుర్మార్గపు నేరస్తుల చేతిలో ఒక మంచి విద్యార్థినిని పోగొట్టుకున్నామన్నారు. నింధితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమగ్రమైన విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలన్నారు. ఇది వరకే ఎస్పీకి, డిజిపికిపై స్థాయి అధికారులకు సమావేశం చేరవేర్చమన్నారు. ఇలాంటి పరిస్థితి మరి ఎవరికీ రాకుండా అనేక చర్యలు చేపట్టాలని ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. మా వైపు నుంచి బాధిత కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, అన్ని విధాలా అందుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు కొక్కంటి శ్రీనివాసులునాయుడు, టీచర్ సుకుమార్‌రెడ్డి, ఎంపిటిసి చలపతి, వైస్ సర్పంచు శివన్న, కొండా మల్లికార్జున, రాందేశాయ్, మాజీ ఎంపిటిసి వేమనారాయణ, బ్రహ్మానందరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, బాబా ఫకృద్దీన్, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, శివన , అశ్వర్థ, హరినాథ్‌రెడ్డి, నాగరాజు, దాదెప్ప, ఆయూబ్, అశ్వర్థ తదితరులు పరామర్శించారు.

ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటాం

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. నీరు నిలిచిన కాలనీలు, గ్రామాల్లో ప్రజలకు ప్రత్యామ్నాయ వసతి, రేషన్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నెంబర్లు కలెక్టర్ కార్యాలయం లాండ్ లైన్ 08554-220009, మొబైల్ నెంబర్ 8500292992, అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం మొబైల్ నెంబర్ 9394188818, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం మొబైల్ నెంబర్ 9493188228, గుంతకల్లు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంమొబైల్ నెంబర్ 9390977721లకు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లాలో వాగులు, వంకలు, ఉధృతంగా ప్రవహిస్తున్న చోట వాహన దారులు ముందస్తు సమాచారంతోనే ప్రయాణాలు చేపట్టాలన్నారు.

క్లీన్ ఇండియా క్యాంపెయిన్‌ను జయప్రదం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్లీన్ ఇండియా క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ సూచించారు. జెఎన్‌టియు సమావేశ మందిరంలో శుక్రవారం క్లీన్ ఇండియా క్యాంపెయిన్‌పై సమీక్ష సమావేశాన్ని విసి రంగ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 31 వరకు క్లీన్ ఇండియా క్యాంపెయిన్ నిర్వహనలో భాగంగా చేపట్టాల్సిన అంశాలపై క్యాలెండర్‌ను రూపొందించుకోవాలని సూచించారు. ప్రధానంగా కళాశాల పరిశుభ్రదత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ పరనిధిలోని ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లంతా పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర